తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 27 జులై 2025

పేజీలు : 8

Follow :



## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

**శనివారం సాయంత్రం 6 గంటలకు 35. 40 అడుగులు..**





**భద్రాచలం జూలై 26 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం గణనీయంగా పెరుగుతున్నది. శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు 26 అడుగులకు చేరుకున్న గోదావరి నీటిమట్టం శనివారం సాయంత్రం 6 గంటలకు 35. 40 అడుగులకు చేరుకొని ఇంకా పెరుగుతూనే ఉన్నది. ఇదేవిధంగా పెరుగుతూ ఆదివారం నాటికి మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులకు చేరుకోవచ్చని అంచనాలతో అధికారులు అప్రమత్తమైయారు. అంతే కాకుండా గోదావరి ఉపనది అయిన తాలు పేరు నది ప్రవహిస్తూ ఉండటం వల్ల శనివారం ఆరు గేట్లు రెండు అడుగుల మేర ఎత్తి 24 358 క్యూసెక్కుల నీటిని గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నారు. దీంతో గోదావరి నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నది. భద్రాచలం వద్ద 36. 40 అడుగులకు చేరుకోవడంతో 9 లక్షల 32 వేల 288 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తున్నది. 36.40 అడుగులకు గోదావరి వరద చేరుకోవడంతో శనివారం సాయంత్రం భద్రాచలం వద్ద స్నాన ఘట్టాలు మునిగిపోయాయి.

**భారీ వర్షానికి తూరుబాక వద్ద ట్రాఫిక్ అంతరాయం..**

భద్రాచలం నుండి చర్ల వెంకటాపురం చతిస్గడ్ రాష్ట్రానికి వెళ్లే ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద భారీ ఇసుక లారీలు వెళ్లటం వలన అప్రోచ్ రోడ్డు మొత్తం ధ్వంసం అయింది. దీంతో ఆ రోడ్డుపై వెళ్లడానికి వాహనాలు తీవ్ర ఇబ్బంది పడటంతో గంటలు తరబడి ట్రాఫిక్ జామ్ అవుతున్నది. దీంతో తూరుబాక నరసాపురం గ్రామస్తులు ఈ రోడ్డు గుండా ఇసుక లారీలు తిరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని శనివారం ధర్నా నిర్వహించారు.

**ఘోర రోడ్డు ప్రమాదం** స్పాట్‌లోనే ఇద్దరు డీఎస్పీలు

## దుర్మరణం

**అదనపు ఎస్పీ, డ్రైవర్‌కు తీవ్ర గాయాలు**

**విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘటన**

**ఘటన స్థలాన్ని పరిశీలించిన రాచకొండ కమిషనరేట్ అధికారులు**

వార్తా 2వ పేజీలో

### వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య**



**వేములపల్లి, జులై 26, జనంసాక్షి:**
గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని మండల ప్రజలు

మిగతా 2లో



## ప్రజా సంక్షేమానికి పెద్దపీట

**కల్యాణలక్ష్మి, షాధీముబారక్, రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే పాయం**


**బూర్గంపహాడ్ జూలై 26 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్యార్డులో శనివారం తహశీల్దార్ కేఆర్ కె ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీని ఆయన లాంచనంగా ప్రారంభించారు. మండలానికి 29 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాధీముబారక్ చెక్కులు అందించడంతో పాటు 25 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 986 మందికి రేషన్కార్డులను అందజేయడంతో అదనంగా చేర్చిన 2116 మంది లబ్దిదారుల కార్డులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలో పేదవర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చేందుకు

మిగతా 2లో

## జాలు వారుతున్న..

# నీళ్లు అందాల సవ్వలు

### కనువిందు చేస్తున్న సోమాలమ్మ జలపాతం



**చర్ల (జనంసాక్షి)**
ఏజెన్సీ ప్రాంతంలో పెద్దగా కనిపించని ఎంతో ముచ్చటైన ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సోమలమ్మ జలపాతం ఒకటి. ఈ జలపాతం ఉన్నట్లు గత మూడేళ్ల క్రితం పెద్దగా ఎవరికి తెలియదు. మెల్లగా ప్రాచుర్యం లోకి వచ్చింది . అప్పటి నుంచి ప్రతి ఏటా వర్షాకాలంలో ప్రకృతి ప్రేమికులు కష్టమైనా.. ఈ జలపాత అందాలను ఆస్వాదిస్తున్నారు. కాకుంటే ఇక్కడికి వెళ్లాలంటే కొద్ది దూరం కాలినడక తప్పదు. మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలోని వెంకట చెరువు వరకు రహదారి ఉంది. అక్కడ నుంచి ఈ కార్యనిర్లు మూడు కిలోమీటర్ల మేర నటిస్తే సోమల మధ్య వస్తుంది. దట్టమైన అటవీ ప్రాంతం... పెద్ద ఎత్తున కొండలు.. ఆ కొండల మీద నుంచి జాలువారుతున్న జలపాత దృశ్యాలు ఎంతో కనువిందు చేస్తున్నాయి. గత కొద్ది రోజుల కురుస్తున్న వర్షాలతో ఈ జలపాతం జలసవ్వడిని రేపుతోంది.. యువత నడుచుకుంటూ వెళ్లి ఈ జలపాతం అందాలను ఆస్వాదిస్తూ సందడి చేస్తున్నారు . ఇటీవల జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ మార్గం ద్వారా అత్యంత దటమైన అటవీ ప్రాంతాన్ని చూసి ముద్దులయ్యారు జలపాతం విషయం ఆయన దృష్టిలో లేకున్నా ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా చేస్తామని సూచనప్రాయంగా పూసుగు ప్ప పర్యటనలో కలెక్టర్ వెల్లడించారు.

### ఘోర రోడ్డు ప్రమాదం

# స్పాట్‌లోనే ఇద్దరు డీఎస్పీలు దుర్మరణం



అదనపు ఎస్పీ, డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘటన

ఘటన స్థలాన్ని పరిశీలించిన రాచకొండ కమిషనరేట్ అధికారులు

**చౌటుప్పల్ జూలై 26 (జనంసాక్షి):** చౌటుప్పల్ మండలం పరిధిలోని కైతాపురం గ్రామ స్టేజ్ వద్ద శుక్రవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. విజయవాడ నుండి హైదరాబాద్ వైపుగా వెళ్తున్న స్కార్పియో వాహనం ముందుగా ఉన్న లారీ హఠాత్తుగా బ్రేక్ వేయడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని ఎదురుగా వస్తున్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు డిప్యూటీ సూపరిండెంట్లు చక్రధర్ రావు, శాంతారావులు అక్కడికక్కడే మృతి చెందారు. వాహనంలోని అదనపు ఎస్పీ ప్రసాద్, డ్రైవర్ నర్సింగ రావులు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వీరిని వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని కామినేని హాస్పిటల్‌కు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన రాచకొండ కమిషనరేట్ అధికారులు**

మండలం కైతాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ప్రాంతాన్ని రాచ కొండ పోలీస్ అధికారులు స్వయం గా పరిశీలించారు. రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, డీసీపీ అక్షన్స్ యాదవ్, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసీబీ అధికారి మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మధకుమార్, రూరల్ సీఐ రాములు, ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్ తదితరులు ఘటనా స్థలానికి చేరుకుని పర్యవేక్షించారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. ఘటనా స్థలంలో ఉన్న పరిస్థితిని, సీసీటీవీ పుటేజ్‌లను పరిశీలించారు. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# ప్రజా సంక్షేమానికి పెద్దపీట

### కల్యాణలక్ష్మి, షాధీముబారక్, రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే పాయం

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థికసాయంతో పాటు అనారోగ్యాల బారిన పడిన వారి కుటుంబాలకు చేదోడుగా ఉండేలా సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో బాలయ్య, పలుశాఖల అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌ంధీ, కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు భజన సతీష్, కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్, మంద నాగరాజు, కైపు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చల్లా వెంకటనారాయణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతో ఉజ్వల భవిష్యత్తు

- విద్యార్థులు నేరాల జోలికి వెళ్ళవద్దు..
- మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు..
- 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్



**కోదాడ, జూలై 26 (జనంసాక్షి):** విద్యార్థులు న్యాయ సేవల పై అవగాహన పెంచుకొని చదువుపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి, మెడికల్ బాలికల కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవు తుందని ముఖ్యంగా కళాశాలలో యువత ఏమాత్రం తప్పటడుగు వేసిన భవిష్యత్తులో జీవితం అంధకారంగా మారే అవకాశం లేకపోలేదు అన్నారు. చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం, ఫోక్సో చట్టాలను విద్యార్థు లకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకట రెడ్డి , బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, సీనియర్ న్యాయవాది గట్ల నర్సింహారావు, టి.సీతారామరాజు, చలం ,దొడ్డ శ్రీధర్, జానీపాషా, కె.శరత్ కుమార్, ఆవుల మల్లిఖార్జున్, ప్రిన్సిపాల్ సిరి కొండ శ్రీనివాస్, మండవ మధు, శివశంకర్ దుర్గాప్రసాద్,పారా లీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



### త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు

# పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

### బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ పిలుపు

**భువనగిరి, జులై 26 (జనంసాక్షి)** భువనగిరి పట్టణంలో స్థానిక ఎంఎన్ఆర్ గార్డెన్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలలో ఆయన మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిజెపి అధిక స్థానంలో విజయం సాధించేలా ప్రతి బూతు అధ్యక్షుడు బూతులలో వర్క్ షాప్ లు నిర్వహించాలని అన్నారు.వార్డ్ మెంబరు, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా భువనగిరి మండలం నుంచి అధిక సంఖ్యలో గెలిపించాలని పిలుపునిచ్చారు. భువనగిరి మండల శాఖ అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మండలం ఇంచార్జ్ జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి , జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బులు సురేష్ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శిలు నాగు వినోద్ కుమార్, మాటూరు అనిల్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు క్యాసాని శ్రీనివాస్ యాదవ్, వడ్డబోయిన వెంకటేష్, మట్ట ఆంజనేయులు, నల్ల మాస్ శేఖర్, బుగ్గ దేవేందర్, భూక్యా నరేష్ నాయక్, బూరుగు మణికంఠ, పడమటి మాణిక్యం రెడ్డి, భువనగిరి సిద్దు గౌడ్, సర్దార్ శ్రీకాంత్, వెంకటేష్ నాయక్, బబ్బురి శంకర్ గౌడ్ మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య



అప్రమత్తంగా ఉండాలని మాడ్గులపల్లి ఎస్ఐ డి.కృష్ణయ్య సూచించారు.శని వారం స్థానికంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ గ్రామాలలో శిధిలావస్థలో ఉన్నటువంటి భవనాలు,చెట్లకింద ఎవ్వరు నివాసంఉండవద్దనితెలిపారు మండలం లోని మూసి పరివాహక ప్రాంతాలైన చిరుమర్తి పోరెడ్డిగూడెం గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండి రైతులు వ్యవసాయ విద్యుత్ స్తంభాల వద్ద అప్రమ త్తంగా ఉండాలన్నారు.మూసి రిజర్వాయర్ కు ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద వస్తునందున మూసి రిజర్వాయర్ గేటు తెరిచి నీటిని దిగువకు విడిచి పెట్టడం తో మూసి పరివవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండిపశువులనుఅటువైపువెళ్ళ కుండా చూసుకోవాలన్నారు .మండలంలో వర్షాల కారణంగా ఎలాంటి విపత్తు జరిగిన వెంటనే 100 కాల్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వర్షాలను కారణంగా జరిగే విపత్తులను ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 24గంటలపాటు సహాయసహకారా లు అందించేందు కుఅందుబాటులోఉ ంటామని ఆయన తెలిపారు.



# అధికార దాహంతో విఫలమైన ప్రభుత్వాలు

## ఆచరణలో పూర్తిగా శూన్యం : సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు

**మునగాల, జూలై 26(జనంసాక్షి):** పాలక పార్టీల ప్రభుత్వాలు అధికార దాహంతో అనేక వాగ్దానాలు చేసి ఆచరణలో పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరం సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం దేశగాని వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, అక్రమ సంపాదన వెలికి తీస్తామని, సంవత్సరంకు ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం.. అధికార%శీ% లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను నేడు పూర్తిగా కార్పోరేట్ శక్తులకు



అనుకూలంగా చట్టాలను మార్చివేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రైవేటుపరం చేసే వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి కంపెనీ వ్యవసాయ విధానాలు అమలు చేయాలని చూసింది. ఈ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీలో 13 నెలల పాటు ఢిల్లీ నగరాన్ని దిగ్బంధనం చేస్తే మోడీ దిగివచ్చి వ్యవసాయ చట్టాలను అమలు చేయటం రద్దుపరిచారని అన్నారు. ఇప్పటికైనా స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బట్టు నాగయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, శాఖా కార్యదర్శులు వీరబాబు, వీరస్వామి, శేఖర్ రెడ్డి, జానకిరెడ్డి, నారాయణరెడ్డి, సుందరయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా..డిఏపికి కొరత లేదు

## రైతులకు ఎంఆర్పీకే ఎరువులు విక్రయించాలి

## ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** యూరియా, డిఏపికి జిల్లాలో కొరత లేదని,సరిపోను నిల్వలు ఉన్నాయని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సూర్యాపేట పట్టణంలోని మార్కెట్ లోని రుక్మధార్ ఎరువుల దుకాణంను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ దుకాణదారులు ఎంఆర్పీ ధరలకే ఎరువులు విక్రయించాలని ఆదేశించారు.ఈ పాస్ మిషన్ ద్వారా నిల్వలు పరిశీలించారు.రైతులు ఏ రకం విత్తనాలు కొనుగోలు చేశారని యజమానిని అడగగా, సన్న రకం ఎక్కువ కొనుగోలు చేసారని తెలిపారు.షాప్ లో ఉన్న యూరియా,డిఏపి నిల్వలు పరిశీలించారు.యడవెల్లి గ్రామానికి చెందిన బాను అను రైతుని మీకు ఎన్ని ఎకరాలు ఉంది, ఏ పంట వేశారు, ఎకరానికి ఎంత యూరియా ఉపయోగిస్తున్నారని అడగగా 3 ఎకరాల వరి పంటకికి 6 యూరియా బస్తాలు ఉపయోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సందీప్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సబ్ స్టేషన్ పనులు ప్రారంభించాలంటూ అధికారులకు వినతి

**తిరుమలగిరి (సాగర్) జూలై 26 (జనంసాక్షి):** మండలంలోని నాయకుని తండాకు మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని ,యువజన కాంగ్రెస్ నాయకుడు మేరావత్ ముని నాయక్ శనివారం మిర్యాలగూడ డివిజన్ కార్యాలయంలోని విద్యుత్ ఫోరంలో అధికారులకు వినతి పత్రం అందజేశాడు .ఈ సందర్భంగా ముని నాయక్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ మంజూరు అయ్యి ఐదు సంవత్సరాలు అవుతుందని, ఇప్పటివరకు ఎటువంటి పనులు ప్రారంభించలేదని తెలిపారు . సబ్ స్టేషన్ పనులకు నిధులు మంజూరు అయినప్పటికీ, అధికారులు సబ్ స్టేషన్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. తక్షణమే సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత రైతుల విద్యుత్ కష్టాలు తీర్చాలని ఆయన అధికారులు కోరారు. 50 సంవత్సరాల క్రితం గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయని, వర్షాకాలంలో అవి విరిగిపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున పాత స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో విద్యుత్ అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మేరావత్ నాగేందర్ ,మేరావత్ బిచ్చాలు రవీందర్, శౌరి, బాలు ,బిక్కు కొండల్ తదితరులు పాల్గొన్నారు.



# చేనేత పరిశ్రమ అభివృద్ధికి సహకరించాలి

**భూదాన్ పోచంపల్లి, జూలై 26(జనం సాక్షి):** పోచంపల్లి చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వీవర్ సర్వీస్ సెంటర్ అధికారి డా.ఎస్ అరుణ్ కుమార్ కు రాష్ట్రపతి జాతీయ అవార్డు వచ్చిన సందర్భంగా శనివారం అధ్యక్షులు భారత లవ కుమార్ వారిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పోచంపల్లి చేనేత పరిశ్రమ అభివృద్ధి కొరకు పలు విషయాలపై చర్చించి, పోచంపల్లి ఇక్కత్ పరిశ్రమను అభివృద్ధి చేయుటకు సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు, సంఘ కార్యదర్శి ముసునూర్ నరసింహ, ఉపాధ్యక్షులు ఈపూరు ముత్యాలు, కుడికాల రామనరసింహ, క్యాషియర్ మంగళంపల్లి రమేష్, సహాయ కార్యదర్శి గంజి బాలరాజు, కొండగట్ల శంకరయ్య, సీత కృష్ణ, వేముల నరేష్, కడవేరు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# బిఈడి అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్

**మునగాల, జూలై 26(జనంసాక్షి):** 2024 డీఎస్సీ నియామకాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి బీఈడీ అభ్యర్థులకు చేసిన అన్యాయాన్ని వెంటనే సవరించి బీఈడీ అభ్యర్థులకు 100% రిక్రూట్మెంట్ తో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన వికలాంగుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్ట విరుద్ధమైన జీవో నెంబర్ 97 కారణంగా నష్టపోయిన స్పెషల్ బిఈడి అభ్యర్థులకు ప్రమోషన్ లో కేటాయించిన 57 పోస్టుల్లో ఇప్పటివరకు కేవలం 126 మందికి అవకాశాలు కల్పించగా మిగిలి ఉన్న 381 పోస్టులకు స్పెషల్ డిఎస్సీలో అర్హత సాధించి ఉన్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్యబాబు, మండల అధ్యక్షులు గోపిరెడ్డి, మదనమోహన్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ లాల్ సింగ్, డి. కృష్ణ, కిషోర్, దుస్సా సతీష్, గజ్వేల్లి రమేష్, లక్ష్మణ్, బక్కయ్య, జగన్, బ్రహ్మయ్య, లక్ష్మణ్, కేశవ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ సూర్యాపేటకై సహకరించాలి




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రతి ఒక్కరికీ శుభ్రమైన, ఆరోగ్యకరమైన జీవనం అందించడమే మున్సిపాలిటీ లక్ష్యమని, ఇందులో అధికారులతోపాటు ప్రజల పాత్ర కూడా కీలకమని మున్సిపల్ డిఈ సత్యారావు, శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక 46వ వార్డులో నిర్వహించిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా సమావేశంలో మాట్లాడుతూ వార్డులలో పారిశుద్ధ్యం, త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలపై సమీక్ష చేపట్టి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ఇంటిలోని తడి,పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అన్నారు.వార్డు ప్రజలు స్వచ్ఛతపై స్పందించాలని సూచించారు.పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెరగాలని, ప్రభుత్వ కార్యక్రమాలన్ని వార్డు స్థాయిలో విజయవంతం కావాలంటే ప్రజలు చురుకుగా ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ టీపీఓ ఉయ్యాల సోమయ్య , ఏఈ తిరుమలయ్య, రాజురెడ్డి ,రెవిన్యూ అధికారులు ఎండీ.గౌసుద్దీన్,ఇండ్ల మనోజ్ , యాదగిరి,టీఎంసీ శ్వేత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, హెల్త్ వర్కర్లు, దంతాల వీరయ్య ,సందీప్ ,బావు సింగ్ వార్డు అధికారి సరిత, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కనికరం లేని కన్న పేగు

## మానవతా విలువలు మరిచి కక్షసాధింపు..

తల్లిదండ్రుల ఇంటినే కూల్చాలంటూ
హైకోర్టు మెట్లెక్కిన సొంత కొడుకు...
నిత్యం నరకం చూస్తున్న వృద్ధ దంపతులు..
ఇంటిని కూల్చివేస్తే..ఆత్మహత్యే శరణ్యం
బంధాలు బంధుత్వాలకు విలువలు మాయం



**మర్రిగూడ, జూలై 26 (జనంసాక్షి)**
తల్లిదండ్రుల ఇంటినే కూల్చాలని హైకోర్టు మెట్లు ఎక్కిన ఓ కన్న కొడుకు...మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన మల్గిరెడ్డి మాధవరెడ్డి, సుశీల్లమ్మ దంపతులు (72) వీరికి ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడపిల్ల సంతానం. అందరి పెళ్లిళ్లు చేసి హాయిగా విశ్రాంతి తీసుకునే సమయంలో, పెద్ద కొడుకు శ్రీనివాస్ రెడ్డి తల్లిదండ్రులు 25 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇంటికి, అనుమతి లేదని హైకోర్టు మెట్లు ఎక్కాడు. తల్లిదండ్రులు ఉంటున్న ఇంటినే కూల్చివేయడానికి నిత్యం, ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతూ, తల్లిదండ్రులను వేధింపులకు గురిచేస్తున్నాడని, వృద్ధ దంపతులు రోధిస్తున్నారు. అల్లారు ముద్దుగా పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేసిన పాపానికి, తమ పెద్దకొడుకు ఇంతటి దుశ్చర్యకు దిగుతాడని అని కలలో కూడా అనుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మల్గిరెడ్డి మాధవరెడ్డి, సుశీలమ్మ దంపతులు తెలిపిన వివరాల ప్రకారం, వీరు ఇద్దరూ కలిసి కాయాకష్టం చేసుకుని, 14 ఎకరాల భూమిని సంపాదించారు. ఇందులో ఆడపిల్లకు మూడు ఎకరాల భూమిని బహుమతిగా ఇచ్చారు. మిగిలిన 11 ఎకరాల భూమిలో నుంచి, రెండు ఎకరాల భూమిని ఆర్థిక పరిస్థితి బాలేక 2019 లో అమ్ముకున్నారు. ఈ డబ్బులతో కరోనా సమయంలో మల్గిరెడ్డి మాధవరెడ్డి కరోనా సోకడంతో, వైద్య ఖర్చులతో పాటు వ్యవసాయంలో పంటలు పండక నష్టాలు వచ్చి, పెద్ద కొడుకు శ్రీనివాస్ రెడ్డి చేసిన అప్పుల కోసం రెండు ఎకరాల భూమిని అమ్ముకున్నారని తెలిసింది. ఈ క్రమంలోనే పెద్ద కుమారుడు శ్రీనివాస్ రెడ్డి తొమ్మిది ఎకరాల భూమిని మూడు భాగాలుగా చేయాలని, దేవరకొండ కోర్టులో కేసు వేసాడు. ఇది ఇలా ఉండగా వట్టిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 1 నందు ఇంటి స్థలం కోసం 25 సంవత్సరాల క్రితం, 12 గుంటల భూమిని కొనుగోలు చేసి ఇద్దరు కుమారుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి, రెండు గుంటల భూమిలో మాధవరెడ్డి ఇల్లు నిర్మించుకున్నాడు. దాదాపు ఇంటి నిర్మాణం చేపట్టి నివాసం ఉండబట్టి 25 సంవత్సరాలు కావస్తుంది. ఇదే అదునుగా భావించి, తల్లితండ్రులను ఎలా ఇబ్బంది పెట్టాలని ఆలోచన చేసిన పెద్ద కుమారుడు, ఇంటి నిర్మాణానికి అనుమతులు లేవని కక్షపూరితంగా ఇంటిని కూలగొట్టాలని హైకోర్టును ఆశ్రయించాడు. ప్రభుత్వ కార్యాలయంలో ఇంటి నిర్మాణంపై ఫిర్యాదులు ఇస్తూ, నిత్యం వేధింపులకు గురి చేస్తున్నాడని కన్నీరు మున్నీరయ్యారు, 70 ఏళ్ల వయసులో మమ్ములను ఇబ్బందులకు గురిచేస్తూ కోర్టుకు ఈడ్చడం ఎంతవరకు న్యాయమని వాపోయారు. ఒకవేళ ఇల్లు కూల్చడానికి ప్రయత్నిస్తే ఆత్మహత్యే శరణ్యమని గుండెలను బాదుకున్నారు. వృద్ధ దంపతుల రోదనలు విన్న గ్రామస్తులు సైతం కంటతడి పెట్టారు. మాకు న్యాయం చెయ్యండంటూ, కనపడిన వారికి దండం పెడుతూ రోదిస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు బంటు సైదులు

**వేములపల్లి 26 జూలై (జనంసాక్షి):**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోమండలం లోని అన్ని స్థానాలలో పోటీచేసి బిజెపి సత్తా చాటాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు బంటు సైదులు అన్నారు.వేములపల్లి మండలకేంద్రం లోని పార్టీ కార్యాలయంలో బిజెపి మండలఅధ్యక్షులు పెదమాం భరత్ అధ్యక్షతన నిర్వహిం చిన స్థానిక సంస్థల ఎన్నికల మండల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అన్ని ఎంపిటిసి స్థానాలకు జెడ్పిటిసి స్థానానికి అభ్యర్థు లను నిలబెట్టి బిజెపి గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యక ర్తలుకృషిచేయాలనిపిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయ శక్తి బిజెపి మాత్రమేనని,కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రజలను మరోసారిమోసంచేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తొలగించినప్పుడే నిజమైన బీసీలకు న్యాయం జరుగుతుందని ఈవిషయాన్ని ప్రతి కార్యకర్త ఇంటింటికి చేర వేసి కేంద్ర ప్రభుత్వ పథకా లను గ్రామ గ్రామానికి గడపగడకు చేరవేసి స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఎన్నికల కోఆర్డినేటర్ చిర్ర సాంబమూర్తి యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాజి సత్యనారా యణ,పెదమాంవెంకన్న,మహిళా మోర్చాజిల్లాకార్యదర్శి పందిరిభాగ్యమ్మ,దళితమోర్చా జిల్లా పగిడిపల్లి సోమయ్య, మండల ముఖ్య నాయకులు నిమ్మల జాన్ రెడ్డి,జెర్రిపోతుల శోభన్ బాబు, పెదమాం ప్రసాద్ ,చక్కని ఉపేందర్,నిమ్మనగోటి మహేష్,మజ్జిగపు రాంరెడ్డి, శీలం లింగస్వామి అలకుంట్ల మహేష్ అనిల్, సతీష్, రమేష్, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.






## డీలర్లు ఈ-పాస్ యంత్రంతో ఎమ్మార్పీ ధరకే

# ఎరువులు విక్రయించాలి

### మార్క్ ఫెడ్ స్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**మాడ్గులపల్లి 26 జూలై (జనంసాక్షి):**
ఎరువులదుకాణాల డీలర్లు వ్యాపారులు ప్రభుత్వ నియ మనిబంధనలు పాటించి ఈ- పాస్ యంత్రం తో ఎమ్మార్పీ ధరకేఎరువులువిక్రయించాలని స్టేట్ మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మాడ్గుల పల్లి మండల కేంద్రంలోని నాగా ర్జున డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీని ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా అయ న గోదాంలోని ఎరువుల స్టాక్ అమ్మిన ఎరువుల బిల్లులు, స్టాక్ రిజిస్టర్,ఈ పాస్ మెషిన్ తోపాటు పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణ డీలర్లు ఈ-పాస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు జరిపిఎమ్మార్పీధరకేవిక్రయించాలని కోరారు. యూరియాను వ్యవసాయ అవసరాలకు మాత్రమే వినియోగించాలని వ్యవసాయేతర అవసరాలకు యూరియాను మళ్ళించే దుకాణదారులు, ఇతరులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి అధికారి శ్రవణ్ కుమార్ , మార్క్ ఫెడ్ డిఎం జ్యోతి,డిసిఓ పత్యనాయక్,మండల వ్యవసాయాదికారి మార బోయిన శివరాంకుమార్ , డీలర్లు, వల్లపురెడ్డి యాదగిరి రెడ్డి, కర్లపాటి శ్రీను, భాస్కర్ రెడ్డి తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డోకె బాలకృష్ణ దశదినకర్మలో పాల్గొన్న హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**భువనగిరి రూరల్, జులై 26(జనం సాక్షి)**
మండలం లోని కునూరు గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుస్వర్గీయ డోకె బాలకృష్ణ దశదిన కర్మ కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, నివాళులు అర్పించారు.భువనగిరి పార్లమెంటు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ మరియు మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,భువనగిరి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ, అబ్బగాని వెంకటేష్, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, కునూర్ మాజీ సర్పంచ్అంకర్ల మురళి,చిందం మల్లికార్జున్, కటిక జంగయ్య,పుట్ట వీరేశం, రాసాల మల్లేష్, నోముల మహేందర్ రెడ్డి,చిన్నం పాండు, ఎంపీటీసి రాసాల మల్లేష్,గ్రామ శాఖఅధ్యక్షులు మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఛాంపియన్స్ పాఠశాలలో ఘనంగా రెడ్ కలర్ డే కార్యక్రమం




**గుర్రంపోడు: జులై 26(జనంసాక్షి)**
గుర్రంపోడు మండల కేంద్రంలోని లిటిల్ ఛాంపియన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు రెడ్ కలర్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారు లందరూ రెడ్ కలర్ దుస్తులు ధరించి అలరించారు.వివిధ రకాల రెడ్ కలర్ వస్తువులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..మా పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు రెడ్ కలర్ డే జరుపడం చాలా సంతోషంగా ఉందని,పాఠశాలలో చిన్నారులకు యాక్టివిటీ ఆధారిత విద్యను అందిస్తున్నామని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను గ్రామీణ ప్రాంతంలో అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వారికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కడారి స్వామి,బండారు ఉపేందర్, నవీన్,నరేష్, పిల్లి పరిమళ,చంద్రకళ,రమాదేవి జిన్ని, సుబ్బి, జ్యోత్స్న, అఖిల,హసీనా, సోనాలి,జ్యోతి మరియు రొండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ లో యూరియా నిల్వలను ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ



**వేములపల్లి 26 జూలై (జనంసాక్షి):**
మండల కేంద్రంలో పిఎసిఎస్ నిల్వవించిన యూరియాను శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలెంపాటి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాట్లాడుతూ పిఎసిఎస్ కార్యదర్శి రవీందర్ రావు ను యూరియా స్టాకు వివరాల అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హేమలత, డిప్యూటీ తాహశీల్దార్ కోటేశ్వరి, మండల వ్యవసాయ అధికారి రామావత్ కిషోర్ నాయక్, ఏఈఓ నితిన్ నాయక్, కార్యాలయం సిబ్బంది రాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు కథనాలు రాసే జర్నలిస్టులను వదిలిపెట్టం

❑ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పై అసత్య ఆరోపణలు

❑ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి



**కొండమల్లేపల్లి, జులై 26 (జనంసాక్షి):** ప్రజల ఆశీర్వాదంతో ప్రజాసేవ చేయడానికి అఖండ మెజార్టీతో గెలుపొందిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పై కొందరు స్వార్థపరులు రుజువులు లేకుండా అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని గౌరవప్రదమైన వృత్తిలో ఉంటూ పత్రికా విలువలకు తిలోదాకలు ఇచ్చే తప్పుడు కథనాలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరు వేమన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పై సోషల్ మీడియాలో కొన్ని ఊసరవెల్లి పత్రికల్లో వచ్చిన ఆధారాలు లేని అసత్య కథనాలను ఖండిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సామాగ్రి తీసుకొపోవడంతోనే రిన్నోవేషన్ చేయించారని అన్నారు. అధికార ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వ్యక్తిగత ఇల్లు కాదని క్యాంపు కార్యాలయంలో వసతులు తమకు నచ్చినట్లు వాస్తు ప్రకారం ఏర్పాటు చేయడం సహజమని ఇది కూడా తప్పేనా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కు దేవరకొండలో సొంత ఇల్లు ఉందని యూట్యూబ్ ఛానల్, కొన్ని పత్రికల్లో అసత్య కథనాలు రాయడం అవాస్తవం అని ఎమ్మెల్యే బాలు నాయక్ కు ఎక్కడ సొంత ఇల్లు ఉందో తప్పుడు కథనాలు ప్రసారం చేసిన వాళ్ళు చూపించాలన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ తన ఇంటికి రిన్నోవేషన్ చేపిస్తున్నారని అసత్య ప్రచారాలు చేశారన్నారు. గతంలో అక్కడ నిర్మాణాల్లో పలు లోపాలు ఉండడం వల్ల తిరిగి మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు. చిన్నపాటి వర్షం ఉరుములతో కూడిన పిడుగులు పడితేనే దెబ్బతిన్న ప్రహరీ గోడలు, ఏసీలు, విద్యుత్ పరికరాలు దెబ్బతిన్నాయన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నాసిక నిర్మాణ పనులతోనే కొన్ని ప్రమాదాలు జరిగాయని మాజీ మంత్రి కేటీఆర్ కు కూడా తెలుసు అన్నారు. దీనిపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన క్యాంపు కార్యాలయంలో వర్షం వస్తే ఉండలేని పరిస్థితిలో ఉందని వారు తెలిపారు. ఎమ్మెల్యే బాలు నాయక్ పై సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఖబర్దార్ అని హెచ్చరించారు. బాలు నాయక్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని దీని పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దేవరకొండ నియోజక వర్గంలో ఇంతవరకు ఏ ఎమ్మెల్యే కూడా చేయనంత అభివృద్ధిని మా ఎమ్మెల్యే బాలునాయక్ అభివృద్ధి చేసి చూపిస్తుంటే ఆయన ఎదుగుదల చూడలేక కొంతమంది స్వార్థపరులు లేనిపోని కథనాలు సృష్టిస్తున్నార న్నారు. ఇకనుండి ఎవరైనా ప్రజా ప్రభుత్వంపై ఎమ్మెల్యే బాలు నాయక్ పై ఎలాంటి ఆధారాలు లేని కథనాలు ప్రసారం చేసినా, తప్పుడు కథనాలు రాసినా వదిలిపెట్టి ప్రసక్తే లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు సముచిత గౌరవం ఉంటుందని కొన్ని పత్రికా, చానల్స్, సోషల్ మీడియాలలో తప్పుడు కథనాలు రాసి ప్రచారాలు చేసి అభాసుపాలు కావద్దని సూచించారు. ప్రతిపక్ష నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని సోషల్ మీడియాలో ఎమ్మెల్యే బాలు నాయక్ పై తప్పుడు ప్రచారాలు చేస్తే తాట తీస్తామని హెచ్చరించారు.



## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంపీడీవో

**కారేపల్లి, జూలై26(జనంసాక్షి) :** కారేపల్లి మండలంలో కోమట్లగూడెం హైస్కూల్ లో శనివారం మధ్యాహ్నభోజనంను ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ తనిఖీచేశారు. మధ్యాహ్న భోజన మెనూ, బియ్యం, కూరగాయలను ఎంపీడీవో పరిశీలించారు. నాణ్యతపై విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థుల ఎదుర్కోంటున్న సమస్య లపై చర్చించారు. పాఠశాలలోనే భోజనం చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, హెచ్ఎం శారద, శ్రీనివాస్, సీఆర్పీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఐ.టి హైదరాబాద్ లో సీటు సాధించిన కోదాడ విద్యార్థిని




**కోదాడ, జూలై 26(జనంసాక్షి):** ప్రతిష్ఠాత్మకమైన ఐ.ఐ.టి లలో మాస్టర్స్ ఆఫ్ డిజైనింగ్ లో జనవరి 19న సీడ్ ఎంట్రన్స్ పరీక్ష దేశవ్యాప్తంగా నిర్వహించటం నిర్వహించారు. ఈ ఫలితాలలో తేజ విద్యాలయ పూర్వ విద్యార్థిని ఉస్తేల శ్రీ మహా ఐ.ఐ.టి హైదరాబాద్ లో మాస్టర్స్ ఆఫ్ డిజైన్ సీటు సాధించడం జరిగింది. బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ అహ్మదాబాద్ లోని ప్రతిష్ఠాత్మకమైన కర్ణావతి విశ్వవిద్యాలయంలోని యునైటెడ్ వరల్డ్ కాలేజ్ ఆఫ్ డిజైన్ కళాశాలలో పూర్తి చేయడం జరిగింది. స్వశక్తితో చదివి కేవలం 15 సీట్లు మాత్రమే గల రెండు సంవత్సరాల ఇండస్ట్రియల్ ప్రొడక్ట్ డిజైన్ కోర్సులో సీటు సాధించిన శ్రీమహా ను తల్లిదండ్రులు రమాదేవి, సోమిరెడ్డి అభినందించారు. భవిష్యత్తులో పారిశ్రామిక ఉత్పత్తులకు మంచి రూపకల్పన చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా విద్యార్థిని తెలిపారు.

# ద్విచక్ర వాహనాల డ్రైవింగ్ పై యువకులకు అవగాహన : ఎస్ఐ అజ్మీరా రమేష్



**కొండమల్లేపల్లి, జులై 26 (జనంసాక్షి):** రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. వాహన చట్టాలకు అనుగుణంగా వాహన యజమానులు అన్ని పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. రోడ్డుపైకి వచ్చే ప్రతి వాహనానికి అన్ని అనుమతి పత్రాలు ఉండాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని అన్నారు. లైసెన్సు లేకుండా వాహనం నడిపితే నేరం అని లైసెన్సు లేకుండా ఎవరైనా పట్టుబడితే శిక్ష తప్పదని వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని లైసెన్స్ అర్హత సాధించిన తర్వాతే వాహనం ఇవ్వాలన్నారు. శనివారం మండల కేంద్రంలో సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆపోజిట్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా ద్విచక్ర వాహనాలు నడిపే యువకులను స్పెషల్ డ్రైవ్ చేపట్టి 20 ద్విచక్ర వాహనాలను పట్టుకొని, యువకులకు ద్విచక్ర వాహనాలపై పూర్తి అవగాహన కల్పించి జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే ప్రతి వాహనదారులు హెల్మెంటు, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనదారులు ఎవరైనా లైసెన్సు, హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుంటే అటువంటి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. వాహనాలకు కచ్చితంగా నెంబర్ ప్లేట్ ఉండాలని, పరిచయం లేని వ్యక్తుకు వాహనాలను ఇవ్వొద్దని సూచించారు. కొండమల్లేపల్లి పట్టణం పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉందని ఎలాంటి తప్పుడు కార్యకలాపాలు చేపట్టినా, దొంగతనాలకు పాల్పడినా, అతివేగంగా వాహనాలు నడిపినా అటువంటి వారిని వెంటనే గుర్తించి చట్టపరంగా శిక్షిస్తామన్నారు. ప్రజలు వ్యాపారస్తులు పోలీసులకు సహకరించాలని ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సరే చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని ఎస్ఐ రమేష్ హెచ్చరించారు.

## పాఠశాల అభివృద్ధికి ప్రవాసాంధ్రుల చేయూత అభినందనీయం

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** పాఠశాల అభివృద్ధికి ప్రవాసాంధ్రుల చేయూత అభినందనీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మిర్యాల సుధాకర్ తెలిపారు. శనివారం సూర్యాపేటకు చెందిన ప్రవాసాంధ్రులు దేవిశెట్టి శ్రీకాంత్, స్వప్న దంపతులు శ్రీ సరస్వతి పాఠశాల యాజమాన్యం ఉపాధ్యక్షులు గుండా రమేష్, పర్వతం శ్రీధర్ కోరిక మేరకు వారికి సుమారు రూ.10 వేల విలువ గల ఇనుప రాక్స్ ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశాలలో స్థిరపడ్డ మాతృభూమిపై మమకారంతో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. అనంతరం గుండా రమేష్,పర్వతం శ్రీధర్ మాట్లాడుతూ శ్రీ సరస్వతి పాఠశాలలో చదువుకొని ఎంతో మంది విద్యారులను ప్రయోజకులను చేసిన పాఠశాల అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండా లక్ష్మయ్య, సీనియర్ సభ్యులు పెండెం చంద్రశేఖర్, పటేల్ నరసింహారెడ్డి, మిర్యాల వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డీలర్లు ఈ-పాస్ యంత్రంతో ఎమ్మార్పీ ధరకే ఎరువులు విక్రయించాలి

### మార్క్ ఫెడ్ స్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ వి.శ్రీనివాస్



**మాడ్గులపల్లి 26 జూలై (జనంసాక్షి):** ఎరువులదుకాణాల డీలర్లు వ్యాపారులు ప్రభుత్వ నియ మనిబంధనలు పాటించి ఈ- పాస్ యంత్రం తో ఎమ్మార్పీ ధరకే ఎరువులు విక్రయించాలని స్టేట్ మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మాడ్గుల పల్లి మండల కేంద్రంలోని నాగా ర్జున డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీని ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయ న గోదాంలోని ఎరువుల స్టాక్ అమ్మిన ఎరువుల బిల్లులు, స్టాక్ రిజిస్టర్,ఈ పాస్ మెషిన్ తోపాటు పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణ డీలర్లు ఈ-పాస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు జరిపీఎమ్మార్పీ ధరకే విక్రయించాలని కోరారు. యూరియాను వ్యవసాయ అవసరాలకు మాత్రమే వినియోగించాలని వ్యవసాయేతర అవసరాలకు యూరియాను మళ్ళించే దుకాణదారులు, ఇతరులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి అధికారి శ్రవణ్ కుమార్ , మార్క్ ఫెడ్ డిఎం జ్యోతి,డిసిఓ పత్యానాయక్, మండల వ్యవసాయాదికారి మార బోయిన శివరాంకుమార్ , డీలర్లు, వల్లపురెడ్డి యాదగిరి రెడ్డి, గార్లపాటి శ్రీను, భాస్కర్ రెడ్డి తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ యాంకర్ కృష్ణవేణి శరకోపన్ ప్రత్యేక పూజలు

**బూర్గంపహాడ్ జూలై 26 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామివారి ఆలయంలో ఆరు భాషలలో ప్రావీణ్య మున్న ప్రముఖ యాంకర్, డబ్బింగ్ ఆర్టిస్ట్,రైటర్ కృష్ణవేణి శరకోపన్ శ్రీ సీతాలక్ష్మణబాలంజనేయ సమేత శ్రీరామచంద్ర స్వామివారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి రామాయణ పారాయణ చేశారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీ సత్యవ్రతలు ఆమెను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి శరకోపన్ మాట్లాడుతూ లోకకళ్యాణర్థం నా మాతా పితృదేవతల శాశ్వత విష్ణుపద ప్రాప్తి కోసం, పితృదేవత ప్రీతీ అనుగ్రహం కోసం స్వయంభుగా వెలసిన బాల హనుమ క్షేత్రంలో రామాయణ పారాయణ పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సోమవారం భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి సన్నిధి లో మా పిన్ని రచయిత్రి. హస్త సాముద్రిక శాస్త్ర నిపుణురాలు కౌతా నిర్మలమ్మ రాసిన రామాయణ అమృత వృక్షం ... పారాయణ చేశానని తెలిపారు. బూర్గంపహాడ్ గ్రామంలో వేంచేసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రవాస ఆంధ్రులు అమెరికా హూస్టన్ నగరంలో ఉండే అఫూన్ కంపెనీ ఫౌండర్ శ్రీని కట్టా యువతకు రామాయణం ఆధునిక జీవితంలోని ఒడుదుడుకులు తట్టుకొని జీవితాన్ని విజయపథం నడిపించే స్వాధ్యాయ గ్రంథంగా తెలుగులో రచించిన వాల్మీకి మూల రామాయణం "రామా రామా భద్రాద్రి రామా అనేపుస్తకాన్నికృష్ణవేణి శరకోపన్ నిరంతరాయంగా 6గంటలు పారాయణం చేశారు.





# హెడ్ కానిస్టేబుల్ మల్సూర్‌కు ఏఎస్ఐ గా పదోన్నతి

**అభినందించిన సీ ఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్**

**పినపాక, జూలై 26 (జనంసాక్షి):**
ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్కే మల్సూర్ కు ఏఎస్ఐగా ఉద్యోగోన్నతి లభించింది. శనివారం ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి అర్థం గా నిలిచే మలుసూర్ కు పదోన్నతి లభించడం పట్ల మండలవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# సూక్ష్మ కళాకారుడికి జాతీయ అవార్డు

**కోదాడ, జులై 26(జనంసాక్షి):**
కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, రెండుసార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత తమలపాకుల సైదులుకు నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ నేషనల్ అవార్డ్ వరించింది శనివారం హైదరాబాదులో జరిగిన త్యాగరాయ గాన సభ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. గతంలో సూక్ష్మ కళారూపాలు 501 బియ్యపు గింజలపై ఎనిమిది భాషల జాతీయ గీతం రాయడం జరిగిందని 13 మిల్లిలా చెస్ బోర్డు విత్ కాయిన్స్ వంటి ఎన్నో కళారూపాలు తాను తయారు చేసినందుకు గుర్తింపుగా తనకు అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. సైదులకు అవార్డు రావడం పట్ల పలువురు కోదాడ పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు..



# కార్గిల్అమర వీరులకు కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్

**భువనగిరి, జులై 26 (జనంసాక్షి)**
కార్గిల్ అమరవీరులకు కాంగ్రెస్ సేవాదళ్ అధ్వర్యంలో ఘనంగా నివాళులు. భారత సైనికులు తమ కుటుంబాలను పక్కనపెట్టి నిస్వార్థంగా మనకోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న సైనికులకు సెల్యూట్ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా యుద్ధంలో ప్రాణాలు అర్పించిన అమరులకు పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్వర్యంలో నివాళులర్పించిన కార్యక్రమంలో బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాజీ మున్సిపల్ చైర్మన్ ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ భారత భూభాగాన్ని ఆక్రమించాలనుకున్న పాక్ కుట్రలను మన ఆర్మీ పరాక్రమణాన్ని రుచి చూపించి ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుంచి యుద్ధ బేరి మోగించి శత్రు సేనలను తరిమి కొట్టింది. ఈ కార్గిల్ పోరులో 527 మంది భారత సైనికులు ఈ కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొంది భారతదేశ పౌరసత్వాన్ని పాకిస్తాన్ కు భారత



ఆర్మీ పరాక్రమాన్ని చూపించిన రోజు ఇది జరిగి 26 సంవత్సరాలు పూర్తయ్యాయని సైనికులు చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా సైనికుల సేవలను గుర్తు చేసుకుంటూ అమరవీరుల స్థూపం వద్ద వారికి పుష్పాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంస్థల నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజ్ రాష్ట్ర సేవా కార్యదర్శి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, మాజీ కౌన్సిలర్ డిఎన్ చారి, సేవాదళ్ నాయకులు డాకురి ప్రకాష్, ఎనగండ్ల సుధాకర్, నాగారం శంకర్,సిరికొండ శివకుమార్, గ్యాస్ చిన్న,గోనె గోపి, కుంచం రాజు, పడిగం శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ చేస్తున్న కృషి అభినందనీయము

**లైన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ రేపాల మదన్మోహన్**

మునుగోడు జూలై 26(జనంసాక్షి):
లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ చేస్తున్న కృషి అభినందనీయమని నల్లగొండ జిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ రేపాల మదన్మోహన్ అన్నారు.మునుగోడు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు సుమారు రూ 1,00,000 ల విలువగల బూట్లు,టై, బెల్ట్,బ్యాడ్జి,విద్యార్థి గుర్తింపు కార్డులను ముఖ్య అతిధి గా విచ్చేసిన లైన్స్ గవర్నర్ లయన్ మదన్ మోహన్ రేపాల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భముగా మదన్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు మా లైన్స్ క్లబ్ లు చేయూత నిస్తామని,జిల్లా వ్యాప్తంగా వందల క్లబ్ లు ఉన్నాయని వాటన్నింటిని వాడుకొని ముందుకు పోవాలని చెప్పారు,చిన్న బడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ వేల మంది విద్యార్థులు,వేలాది మంది ఉపాధ్యాయులకు సేవ చేసిన నాయకుడనీ,అదే పట్టుదలతో ఒక ప్రభుత్వ చిన్న బడిలో 200 మంది విద్యార్థులను చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సుమారు 167 పాఠశాలలో యువ వికాస్ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసి విద్యార్థులు పక్క తోవ తొక్క కుండా నిష్ణాతుల చేత మోటివేషన్ తరగతులు ఇప్పిస్తున్నామని చెప్పారు.అదే విధంగా ఈ క్లబ్ ను పతాక స్థాయికి తీసుకెళ్లి అనునిత్యం తమ సహకారం అందిస్తున్న లయన్ ఇంద్రకంటి ఇంద్రారెడ్డి,ఉప్పల రవికుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు.ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ చూసి ఈ పాఠశాల అభివృద్ధికి తనవంతుగా రూ 20,000 ల సహకారాన్ని త్వరలో అందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమానికివిశిష్ట అతిథిగా వచ్చిన మండల ఎంఈఓ మల్లేశం మాట్లాడుతూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నల్లగొండ జిల్లాకు ఒక ఐకాన్ గా మారింది అని, చిన్న బడిలో పని చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమం లో పిఆర్టియు మునుగోడు మండల అధ్యక్ష కార్యదర్శులు యూసఫ్ పాషా,మేకల అన్నేపురెడ్డి,రాష్ట్ర నాయకులు వెంకన్న




గౌడ్,కళావతి,లయన్ అద్దంకి సునీల్,ఎలైట్ సభ్యులు మల్యాల మల్లయ్య,గోవిందరెడ్డి, బోయపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ యాంకర్ కృష్ణవేణి శరకోపన్ ప్రత్యేక పూజలు

**బూర్గంపహాడ్ జూలై 26 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామివారి ఆలయంలో ఆరు భాషలలో ప్రావీణ్యమున్న ప్రముఖ యాంకర్, డబ్బింగ్ ఆర్టిస్ట్,రైటర్ కృష్ణవేణి శరకోపన్ శ్రీ సీతాలక్ష్మణబాలంజనేయ సమేత శ్రీరామచంద్ర స్వామివారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి రామాయణ పారాయణ చేశారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీ సత్యవ్రతలు ఆమెను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి శరకోపన్ మాట్లాడుతూ లోకకళ్యాణర్థం నా మాతా పితృదేవతల శాశ్వత విష్ణుపద ప్రాప్తి కోసం, పితృదేవత ప్రీతీ అనుగ్రహం కోసం స్వయంభుగా వెలసిన బాల హనుమ క్షేత్రంలో రామాయణ పారాయణ పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సోమవారం భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి సన్నిధి లో మా పిన్ని రచయిత్రి. హస్త సాముద్రిక శాస్త్ర నిపుణురాలు కౌతా నిర్మలమ్మ రాసిన రామాయణ అమృత వృక్షం ... పారాయణ చేశానని తెలిపారు. బూర్గంపహాడ్ గ్రామంలో వేంచేసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రవాస ఆంధ్రులు అమెరికా హూస్టన్ నగరంలో ఉండే అపూన్ కంపెనీ ఫౌండర్ శ్రీని కట్టా యువతకు రామాయణం ఆధునిక జీవితంలోని ఒడుదుడుకులు తట్టుకొని జీవితాన్ని విజయపథం నడిపించే స్వాధ్యాయ గ్రంథంగా తెలుగులో రచించిన వాల్మీకి మూల రామాయణం "రామా రామా భద్రాద్రి రామా అనేపుస్తకాన్నికృష్ణవేణి శరకోపన్ నిరంతరాయంగా 6గంటలు పారాయణం చేశారు.





# హెడ్ కానిస్టేబుల్ మల్సూర్‌కు ఏఎస్ఐ గా పదోన్నతి

## అభినందించిన సీ ఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్

**పినపాక, జూలై 26 (జనంసాక్షి):**
ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్కే మల్సూర్ కు ఏఎస్ఐగా ఉద్యోగోన్నతి లభించింది. శనివారం ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి అర్థం గా నిలిచే మలుసూర్ కు పదోన్నతి లభించడం పట్ల మండలవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# సూక్ష్మ కళాకారుడికి జాతీయ అవార్డు

**కోదాడ, జులై 26(జనంసాక్షి):**
కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, రెండుసార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత తమలపాకుల సైదులుకు నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ నేషనల్ అవార్డ్ వరించింది శనివారం హైదరాబాదులో జరిగిన త్యాగరాయ గాన సభ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. గతంలో సూక్ష్మ కళారూపాలు 501 బియ్యపు గింజలపై ఎనిమిది భాషల జాతీయ గీతం రాయడం జరిగిందని 13 మిల్లిలా చెస్ బోర్డు విత్ కాయిన్స్ వంటి ఎన్నో కళారూపాలు తాను తయారు చేసినందుకు గుర్తింపుగా తనకు అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. సైదులకు అవార్డు రావడం పట్ల పలువురు కోదాడ పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు..



# కార్గిల్అమర వీరులకు కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్

**భువనగిరి, జులై 26 (జనంసాక్షి)**
కార్గిల్ అమరవీరులకు కాంగ్రెస్ సేవాదళ్ అధ్వర్యంలో ఘనంగా నివాళులు. భారత సైనికులు తమ కుటుంబాలను పక్కనపెట్టి నిస్వార్థంగా మనకోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న సైనికులకు సెల్యూట్ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా యుద్ధంలో ప్రాణాలు అర్పించిన అమరులకు పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్వర్యంలో నివాళులర్పించిన కార్యక్రమంలో బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాజీ మున్సిపల్ చైర్మన్ ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ భారత భూభాగాన్ని ఆక్రమించాలనుకున్న పాక్ కుట్రలను మన ఆర్మీ పరాక్రమణాన్ని రుచి చూపించి ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుంచి యుద్ధ బేరి మోగించి శత్రు సేనలను తరిమి కొట్టింది. ఈ కార్గిల్ పోరులో 527 మంది భారత సైనికులు ఈ కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొంది భారతదేశ పౌరసత్వాన్ని పాకిస్తాన్ కు భారత



ఆర్మీ పరాక్రమాన్ని చూపించిన రోజు ఇది జరిగి 26 సంవత్సరాలు పూర్తయ్యాయని సైనికులు చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా సైనికుల సేవలను గుర్తు చేసుకుంటూ అమరవీరుల స్థూపం వద్ద వారికి పుష్పాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంస్థల నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజ్ రాష్ట్ర సేవా కార్యదర్శి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, మాజీ కౌన్సిలర్ డిఎన్ చారి, సేవాదళ్ నాయకులు డాకురి ప్రకాష్, ఎనగండ్ల సుధాకర్, నాగారం శంకర్,సిరికొండ శివకుమార్, గ్యాస్ చిన్న,గోనె గోపి, కుంచం రాజు, పడిగం శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ చేస్తున్న కృషి అభినందనీయము

## లైన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ రేపాల మదన్మోహన్

మునుగోడు జూలై 26(జనంసాక్షి):
లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ చేస్తున్న కృషి అభినందనీయమని నల్లగొండ జిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ రేపాల మదన్మోహన్ అన్నారు.మునుగోడు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు సుమారు రూ 1,00,000 ల విలువగల బూట్లు,టై, బెల్ట్,బ్యాడ్జి,విద్యార్థి గుర్తింపు కార్డులను ముఖ్య అతిథి గా విచ్చేసిన లైన్స్ గవర్నర్ లయన్ మదన్ మోహన్ రేపాల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భముగా మదన్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు మా లైన్స్ క్లబ్ లు చేయూత నిస్తామని,జిల్లా వ్యాప్తంగా వందల క్లబ్ లు ఉన్నాయని వాటన్నింటిని వాడుకొని ముందుకు పోవాలని చెప్పారు,చిన్న బడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ వేల మంది విద్యార్థులు,వేలాది మంది ఉపాధ్యాయులకు సేవ చేసిన నాయకుడనీ,అదే పట్టుదలతో ఒక ప్రభుత్వ చిన్న బడిలో 200 మంది విద్యార్థులను చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సుమారు 167 పాఠశాలలో యువ వికాస్ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసి విద్యార్థులు పక్క తోవ తొక్క కుండా నిష్ణాతుల చేత మోటివేషన్ తరగతులు ఇప్పిస్తున్నామని చెప్పారు.అదే విధంగా ఈ క్లబ్ ను పతాక స్థాయికి తీసుకెళ్లి అనునిత్యం తమ సహకారం అందిస్తున్న లయన్ ఇంద్రకంటి ఇంద్రారెడ్డి,ఉప్పల రవికుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు.ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ చూసి ఈ పాఠశాల అభివృద్ధికి తనవంతుగా రూ 20,000 ల సహకారాన్ని త్వరలో అందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమానికివిశిష్ట అతిథిగా వచ్చిన మండల ఎంఈఓ మల్లేశం మాట్లాడుతూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నల్లగొండ జిల్లాకు ఒక ఐకాన్ గా మారింది అని, చిన్న బడిలో పని చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమం లో పిఆర్టియు మునుగోడు మండల అధ్యక్ష కార్యదర్శులు యూసఫ్ పాషా,మేకల అన్నేపురెడ్డి,రాష్ట్ర నాయకులు వెంకన్న గౌడ్,కళావతి,లయన్ అద్దంకి సునీల్,ఎలైట్ సభ్యులు మల్యాల మల్లయ్య,గోవిందరెడ్డి, బోయపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.






## 20వ డివిజన్ లో ఆహార భద్రత కార్డు మంజూరు పత్రాల పంపిణి

మధిర, జులై 26 జనంసాక్షి:
మధిర పట్టణ పరిధిలో ని 20వ డివిజన్ లో గల 1.నెంబర్ రేషన్ షాపు పరిధిలో గల ఆహార భద్రత కార్డు శాంక్షన్ అయిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పత్రాలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు 20 డివిజన్ అధ్యక్షులు బోల్లెద్దు రాజేంద్ర సాలిక సురేష్ గోపి గోవురాజు శ్రీనివాసరావు సభ్యులు ఇంటింటికి తిరిగి ఇవ్వడం జరిగింది. గత పది సంవత్సరంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని దానివల్ల ప్రభుత్వ పథకాలు ఎన్నో పోయాయని ఇప్పుడు రేషన్ కార్డు ఇచ్చిన మన తెలంగాణ ప్రభుత్వం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి ఆ ఘనత దక్కుతున్నదని అన్నారు. కొత్తగా రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ భట్టి విక్రమార్కకి



ధన్యవాదాలు తెలిపారు.



## గురుకులాలను సందర్శించిన తహసీల్దార్ రాంబాబు

**మధిర, జూలై 26 జనంసాక్షి:**
మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న జ్యోతిబా పూలే, సాంఘిక సంక్షేమ పాఠశాలలు,కళాశాలలను శనివారం మధిర మండల తహసీల్దార్ పరిశీలించడం జరిగింది. ఎడ తెరపి లేని వర్షాల నేపథ్యంలో మధిర మండలంలోని గురుకులాల్లో వసతులను పరిశీలించడం జరిగింది. వర్షాల వలన కలిగే వివిధ సమస్యలు వివరాలను అడిగి తెలుసుకున్న తహసీల్దార్ తగు చర్యలను తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు.



## త్రివేణిలో కార్గిల్ విజయ్ దివస్

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో కార్గిల్ విజయ్ దివాస్ ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన దేశభక్తి గీతాలు, సైనికుల వేషధారణలో చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అమరుల త్యాగాలను స్మరిస్తూ విద్యార్థులు దేశభక్తి ఎదురైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాకిస్తాన్ లాంటి దాయాది దేశాలు కవింపు చర్య కారణంగా భారతదేశం యుద్ధం చేస్తుందే తప్ప భారత్ ఎవరిపైనా దాడికి పాల్పడదని శాంతియుతంగా భారతిని కవ్విస్తే భారీ మూ ల్యం తప్పదని మన సైన్యాలు రుజువు చేశాయని పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ అన్నారు.ఈ యుద్ధాంతరం పాకిస్తాన్ ఏకాకి దేశంగా ప్రపంచం ముందు నిలబడిందని అంతేకాకుండా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పోషించే ఒక వికృత రాజ్యాంగ ప్రపంచానికి తేటతెల్లం అయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని భారత అమరవీరులకు నివాళులు అర్పించారు.




## ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్ చదివే అవకాశం

**చంద్రుగొండ, జూలై 26 (జనంసాక్షి):**
అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ విధానాన్ని వినియోగించుకొని పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వుండేటి ఆనంద కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 14 సంవత్సరాలు నిండిన ఎవరైనా పదవ తరగతిలో ప్రవేశించవచ్చునని, 15 సంవత్సరాలు నిండిన వారు ఇంటర్మీడియట్ చదివే అర్హత కలిగి ఉంటారని వివరించారు. గతంలో పదవ తరగతి లేదా ఇంటర్ పరీక్షల్లో విఫలమైనవారు సబ్జెక్టులు మార్చుకునే సౌకర్యం ఓపెన్ స్కూల్ ద్వారా కల్పించబడినదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ సంబంధిత గోడ పత్రికలు, కరపత్రాలు, సమగ్ర సమాచార సంపుటి లను ఆవిష్కరించారు.మరింత సమాచారం కోసం జి. శంకర్ మహదేవన్‌ను 8498884725 నెంబర్‌లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునందరెడ్డి, శాంతకుమారి, రాజ్యలక్ష్మి, బాబూరావు, బాలు, సుశీల, పద్మ, మోతీలాల్, జయరాం, మీరాసాహెబ్, శ్రీనివాస్, ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్ గంగాధర్, సీసీఓ రమణ, సీఆర్పీలు శిరీష, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యా ప్రమాణాలపై దృష్టి సారించిన ఎమ్మెల్యే జారే

### విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించిన ఎమ్మెల్యే



**చంద్రుగొండ, జులై 26 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే జారే ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా తానే ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులను ప్రశ్నిస్తూ వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలను గమనించి, వారి ప్రతిభను అభినందించారు. విద్యార్థుల నుండి పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకుని, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన..

**చింతకాని, జూలై 26 (జనంసాక్షి)**
చింతకాని మండల పరిధిలో నేరడ వందనం బస్వాపురం నాగులవంచ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు సిపిఐ మండల కార్యదర్శి దుసరి గోపాలరావు లు మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల మొహంలో సంతోషాలను వెదజల్లుతున్నాయి. పది సంవత్సరాల కాలం పాలించిన పాలకులు ఒక్క గృహం కూడా ఇవ్వకపోవడం దౌర్భాగ్యం అని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,ప్రజా ప్రభుత్వం అని, నాటి నుండి నేటి వరకు కూడా నిరుపేదలకు ఇల్లు కట్టించిన ఘనత చరిత్ర ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందని ఆయన తెలిపారు కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుప్రియ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు , మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు,కన్నెబోయిన. గోపి, పంచాయతీ కార్యదర్శి బంధం అర్జున్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పంతంగి అనూష, నాగరాజు, చెర్ర సరిత,షేక్ పటాన్ పంచాయతీ గుమ్మస్తాలు కనకపుడి శంకర్ గొర్రు ముచ్చ.నాన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీసీ హక్కులపై కాంగ్రెస్ కపట ప్రేమ..

○ సర్వేలతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్.. ○ బీసీ వర్గీకరణలో నకిలీ గణాంకాలు.. ○ బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు.. ○ బిజెపి రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్..

**ఖమ్మం, జూలై 26 (జనంసాక్షి):**
ఖమ్మం జిల్లా పర్యటలో భాగంగా ఖమ్మంలో హర్ష హెూటల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మీడియా నిర్వహించారు. బీసీ వర్గాల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపుతున్న ప్రేమ కేవలం సవతి ప్రేమ మాత్రమేనని, అది కపటంతో నిండిన మోసం అని బీసీల హక్కులను తాకట్టు పెట్టి రాజకీయ లబ్ధి కోసం ప్రయోగాలు చేస్తున్న ఆలోచన అంతర్వాహినిగా సాగుతోందని , గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సకల జనుల సర్వేలో బీసీ జనాభా దాదాపు 55 శాతంగా ఉన్నట్టు నివేదికలు వచ్చాయని గుర్తుచేశారు. అదే తరహాలో ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వేలో బీసీ జనాభా తక్కువగా ఎలా నమోదవుతుందో చెప్పాలంటూ ప్రశ్నించారు. సర్వేలు నిర్వహించే యంత్రాంగం ఒకటే కాగా గణాంకాలు ఎలా మారతాయో వివరించాలని, ఇది బీసీలను రాజకీయంగా అణచివేయాలన్న కుట్రలో భాగమని 42శాతం రిజర్వేషన్లతో నిజమైన బీసీ లు నష్టపోతారని చెప్పారు. 10 శాతం




ఈబీసీ రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం జరగదని బీసీ రిజర్వేషన్ల వల్ల ఎంఐఎం పార్టీ కే లబ్ధి అని అన్నారు. బీసీ వర్గాల్లోని వాస్తవ గణాంకాలను తక్కువచేసి, ఇతర వర్గాలను బీసీ జాబితాలో చేర్చే కుట్ర చేస్తున్నారని, ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రమాదకరమైన చర్య అని ఇటువంటి చర్యల ద్వారా బీసీల మధ్య సామాజిక విభేదాలు కలిగించే అవకాశం ఉందని, బీజేపీ పార్టీగా దీన్ని సహించబోదని , రిజర్వేషన్ల పరిమితిని 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం కేవలం ఓట్ల కోసమే హద్దులు దాటి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ వాడుక భాషలో ప్రేమ చూపిస్తూ, ధృతరాష్ట్రుని కౌగిలికి మాదిరిగా ఉంటోందని వారి సమస్యలపై అసలైన పరిష్కారాలు చూపించకుండా, మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, సన్నె ఉదయ ప్రతాప్, తాండ్ర వినోద్ రావు, నున్న రవికుమార్, నంబూరి రామ లింగేశ్వర్ రావు, విజయ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ నిర్మించవద్దు

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేత

**హుజూర్ నగర్, జులై 26 (జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని 14, 15 వార్డులలో జనావాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ నిర్మించవద్దని ఆ ప్రాంత ప్రజలు కోరారు. శనివారం ఆ వార్డు నాయకులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిర్టెల్ టవర్ వల్ల రేడియేషన్ ప్రభావం ఆ ప్రాంత ప్రజలపై పడి అనేక జబ్బులకు, చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో నిర్మించే ఎయిర్టెల్ టవర్ ను నిలుపుదల చేయుటకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సంబంధిత అధికారులు ఈ ప్రాంతంలో ఎయిర్టెల్ టవర్ నిర్మించకుండా



చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కోలపూడి దయాకర్, దగ్గుపాటి బాబురావు, కోల్లపూడి చంటి, శ్రీనాథ్, కోల్లపూడి కళ్యాణ్, అలవాల నరేష్, మామిడి వసంత్, శిగ సత్యనారాయణ, అలవాల ఉపేందర్, కోల్లపూడి కమలాకర్, కుంభ నరసమ్మ, కుంభం గోపి, వెంకటమ్మ, నాయనమ్మ, శ్రీను, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర పోచమ్మ తల్లి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**భూదాన్ పోచంపల్లి, జూలై 26(జనం సాక్షి):** పట్టణ కేంద్రంలోని హస్తినాపురం కాలనీలో శ్రీశ్రీశ్రీ ఎర్ర పోచమ్మ తల్లి దేవాలయ నూతన కమిటీని శనివారం ఆలయ ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెద్దల రమేష్, ప్రధాన కార్యదర్శి చెరుకు నరేష్,



ఉపాధ్యక్షులు పెద్దల చిన్న యాదయ్య, కరగల్ల బాల నరసింహ, సహాయ కార్యదర్శిలు గా జోగు బాలందర్, చెరుకు సుధాకర్, కోశాధికారి మూటపురం నవీన్, సాంస్కృతిక కార్యదర్శి కొమ్ము సంతోష్, గౌరవ అధ్యక్షులు పోతగళ్ళ బిక్షపతి, గౌరవ సలహాదారులు కరగల్ల రంగయ్య, ధర్మకర్తలు పెద్దల దానయ్య, పుట్టల దానయ్య,పోతగళ్ళ దానయ్య, ఎడ్ల చిరంజీవి, పొతగల్ల ఐలయ్య, ఎర్ర దానయ్య,పోతగళ్ళ నాగేష్ లను ఎన్నుకున్నారు.

# తాహశీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

## ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలి

## సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలెంపాటి

వేములపల్లి 26 జూలై (జనంసాక్షి): మండల కేంద్రంలోని తాహశీల్దార్ కార్యాలయాన్ని శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలెంపాటి ఆకస్మికగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా తాహశీల్దార్ కార్యాలయంలోని రికార్డ్ , కంప్యూటర్ ఇతర గదులను పరిశీలించారు. కార్యాలయానికి ప్రహరీ గోడ లేనందున వెంటనే చుట్టూ ఫినిషింగ్ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పనుల కోసం కార్యాలయకు కార్యాలయానికి వచ్చే ప్రజలు వేచి చూడకుండా అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి తాహశీల్దార్ బి .హేమలత, నాయక్ తహశీల్దార్ జి. కోటేశ్వరి,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు మహేందర్ రెడ్డి స్పందన రెడ్డి, తోపాటు కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానంలో బిజెపి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి : గోలి ప్రభాకర్ బీజేపి

**గుర్రంపోడు: జూలై 26 (జనంసాక్షి)** గుర్రంపోడు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ సమావేశం బీజేపీ మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ అధ్యక్షతన మండల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు బిజెపి ఎస్సీ మోర్చ మాజీ జిల్లా అధ్యక్షులు స్థానిక సంస్థల మండల ఎన్నికల ఇంచార్జి గోలి ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ఎంపిటిసి స్థానాలను మరియు జెడ్పిటిసి స్థానం ను బిజెపి గెలుపే లక్ష్యంగా అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బిజెపి అని, కాంగ్రెస్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని ప్రజలను మోసం చేస్తుంది అని అందులో నుండి ముస్లింలను తొలగించినప్పుడే నిజమైన బీసీలకు న్యాయం జరుగుతుంది అని ప్రతి కార్యకర్త ఈ విషయాలను ఇంటింటికి తిరుగుతూ తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను



గ్రామ గ్రామాన ప్రతి గడపకు చేరవేయాలని ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముసుగు పృథ్వీ ,మండల ప్రధాన కార్యదర్శి జినుకల వెంకటేష్ , ఓబీసీ మోర్చా జిల్లా సెక్రటరీ ఐతరాజు నాగరాజు ,మండల సీనియర్ నాయకులు తెలుకుంట్ల రవి ,మండల ఉపాధ్యక్షులు గోగుల రవి,మంటిపల్లి శేఖర్ , వెంకటాపురం శ్రీను, కసర్ల నరేష్ , బొడ్డుపల్లి ప్రవీణ్,సిలివేరు కిరణ్ ,చంద్రమౌళి,గిరి పర్శరాములు ,వద్దిగోని మని,మట్టిపల్లి లింగయ్య,నాయిని వెంకట్ రెడ్డి, తవిటి నాగరాజు,మామిడి నాగరాజు,నేతల భారత్,బొల్లి శంకర్,చందంపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా ను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

## తెలంగాణ మార్క్ పేడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**వేములపల్లి 26జూలై (జనంసాక్షి):** యూరియాను పక్కదారి పట్టిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలంగాణ మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. శనివారం వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రాన్ని సందర్శించి సహకార సంఘం లోఎరువుల అమ్మకాలకు సంబందించిన రికార్డులు , గోడౌన్ లో ఎరువుల నిల్వలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం వేములపల్లి చైర్మన్ జడ రాములు యాదవ్ , జిల్లా సహకారఅధికారి పత్యా నాయక్ , జిల్లా వ్యవసాయఅధికారి శ్రవణ్ కుమార్ , సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణ , మండల వ్యవసాయ అధికారి కిషోర్ , మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ జ్యోతి , మార్కెటింగ్ ఇంచార్జి స్వామి , మండల వ్యవసాయ విస్తరణ అధికారి నితిన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి బోయనపల్లి .రవీంద్రర్ రావు,సిబ్బంది రాజు, యువన్, గంజి యాదగిరి, గిరి, సూరి తదితరులు పాల్గొన్నారు.




# మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**వేములపల్లి 26జూలై (జనంసాక్షి):** ఎన్నికలకు ముందు అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన మరుక్షణమే పూర్తిగా విస్మరించిందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా మల్లేష్ గౌడ్ అన్నారు శనివారం వేముల పల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకానికి తోడు ఇందిరమ్మ కానుక కింద అదనంగా తులం బంగారం ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. జిల్లాలో సుమారు 4000 కళ్యాణ లక్ష్మి దరఖాస్తులు పెండింగ్ లో మూలుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 దాటిన ప్రతి మహిళకు అకౌంట్లో నెల నెల రూ. 2500 జమ చేస్తామని ప్రభగల్బాలు పలికి నేటి వరకు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు కళాశాలకు వెళ్లే విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని ఇవ్వకపోగా గడిచిన 20



నెలల్లో ఏ ఒక్క కొత్త పెన్షన్ అందించలేదని,మహిళలకు గ్యాస్ సబ్సిడీ సైతం ఖాతాల్లో జమ కావడం లేదని ఆయన ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ కిట్ పథకాన్ని అమలు చేయడంతో పాటు గర్భిణులకు రూ 12 వేల ఆర్థిక సహాయాన్ని అందించిన ఘనత బీఆర్ఎస్ కే ఉందన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మహిళల పట్ల మొద్దు నిద్రను ప్రదర్శిస్తుందని ఆయన ఆరోపించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలు తగిన బుద్ధి చెప్తారన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కాంట్రాగడ్డ రాజగోపాల్ రావు, నాయకులు పెదపంగ సైదులు కట్టా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో దండిగ కొమురయ్య అనే రైతు కరెంటు షాక్ తో శనివారం మరణించగా మంథని పట్టణంలోని పోస్టుమార్టం రూమ్ వద్ద వారి పార్థీవ దేహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డి.ఎస్.పి మహేష్ బాబు ఇటీవల గుండెపోటుతో మరణించగా కరీంనగర్ లోని వారి నివాసంలో మహేష్ బాబు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పుట్ట మధు పరామర్శించారు.

సీనియర్ అసిస్టెంట్లకు డీటీలుగా పదోన్నతి:

## జోన్-6లో 28 మందికి అవకాశం..

## హర్షం వ్యక్తం చేసిన టీజీఆర్ఎస్ఏ..

**రాయికల్ జూలై26 (జనం సాక్షి):**
రాష్ట్రంలోని జోన్-6లో రెవెన్యూ విభాగంలో సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ తహశీల్దార్లుగా పదోన్నతి కల్పించడం పట్ల తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాలిపెల్లి ఆనంద్ కుమార్, చిట్యాల భూమయ్య హర్షం వ్యక్తం చేశారు. 28 మందికి పదోన్నతి కల్పించడం పట్ల డిప్యూటీ కలెక్టర్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరెడ్డి కి, రాష్ట్ర రెవెన్యూ సంఘం అధ్యక్షులు బాణాల రాంరెడ్డి కి సీసీఎల్ఏ లోకేష్‌కుమార్ కు, ప్రభుత్వ పెద్దలకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు



## ఎదులాపురం మున్సిపల్ డివిజన్ 5,26,27 వార్డుల కాంగ్రెస్ అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక



భూక్యా పుల్చంద్ నాయక్ 27వ డివిజన్ వార్డు అధ్యక్షులు | బానోత్ ప్రసాద్ నాయక్ 5వ డివిజన్ వార్డు అధ్యక్షులు | బానోత్ సునీల్ నాయక్ 26వ డివిజన్ వార్డు అధ్యక్షులు

ఖమ్మం రూరల్ (జనంసాక్షి)
ఖమ్మం రూరల్ మండల పరిధిలో నూతనంగా ఏర్పడిన ఎదులాపురం మున్సిపాలిటీకి రాబోయే మున్సిపల్ ఎలక్షన్స్ దృష్టి లో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ డివిజన్ నేతలని నియమిస్తోంది. రాహుల్ గాంధీ సూచన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యువతకు పెద్దపీట వేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన ఎదులాపురం మున్సిపాలిటీ లోని 5వ, కే బి ఆర్నగర్ లోని వంశీ కృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన 5వ ,26వ, 27వ డివిజన్ వార్డుల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. 5వ వార్డుకు గాను బానోత్ ప్రసాద్ నాయక్, 26వ వార్డుకుగాను బానోత్ సునీల్ నాయక్, 27వ వార్డుకుగాను భూక్యా పుల్చంద్ నాయక్ ని డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సభ్యులు, ఆయా వార్డు ముఖ్యులు, గ్రామస్తులు హాజరై నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను అభినందించారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు తమ తమ వార్డు మరియు ప్రజల అభివృద్ధికి, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ లక్ష్యాల సాఫల్యం కోసం నిర్విరామంగా కృషిచేస్తామని, తమపై నమ్మకంతో అధ్యక్షులుగా నియమించిన పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో.. ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ....

**ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.....**

గంభీరావుపేటజూలై26(జనం సాక్షి):
గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటం ఉందని, అవకాశం ఉన్నచోట విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గంభీర్ రావు పేట మండలం నమాజ్ చెరువు వద్ద ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెరువు ఎఫ్.టి.ఎల్ లో



ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేనందున జయశంకర్ విగ్రహం ఏర్పాటు కుదరదని కలెక్టర్ తెలిపారు.స్టాట్యూ కమిటీ సభ్యులు అంగీకారం మేరకు గంభీరావు పేట మండలంలో ఉన్న కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, దీనికి సంబంధించి అవసరమైన తదుపరి చర్యలను రోడ్లు భవనాల శాఖ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశం లో ఆర్ ఎం బి ఈ నరసింహ చారి, ఈ.ఈ.పి.ఆర్. సుదర్శన్ రెడ్డి, ఈ.ఈ ఇరిగేషన్ కిషోర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా మాత్రమే పేదరికం నిర్మూలన సాధ్యం

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**బిసిరిసిల్ల జిల్లా కలెక్టర్ పని తీరు ప్రశంసించిన బీసి, రవాణా శాఖ మంత్రి**

**బిరహింఖాన్ పేట గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ లైన్ తరగతులను ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్..**




**రాజన్న సిరిసిల్ల బ్యూరో,జూలై-26,(జనం సాక్షి).**
విద్య ద్వారా మాత్రమే పేదరికంను నిర్మూలించవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.ఇల్లంతకుంట మండలం రహింఖాన్ పేట గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు.మాడల్ స్కూల్ లో విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యే మ్యాథ్స్, తెలుగు, అకౌంటింగ్ ఇంగ్లీష్ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు.కిచెన్ షెడ్డు ను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం రుచిగా వండి వడ్డించాలని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఏ జిల్లాలో లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ చోరువతో ప్రత్యేకంగా ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న బీసి రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను ఫోన్ ద్వారా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ విద్య ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని పిల్లలకు కూడా అందిస్తున్నా మని అన్నారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.
మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శనివారం, ఆదివారం, సెలవు రోజుల్లో కూడా విద్యార్థులు కొంత సమయం చదువు కోసం వెచ్చించాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ మంచి కళాశాలలో చేసేందుకు ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం బాగా చదువుకుంటేనే జీవితం బాగా ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాలలో మోటర్ సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకొని రాగా, అవసర మైన 1.5 హెచ్.పి మోటర్ , ఇతర అవసరాలకు, మరమ్మతులకు, సమస్యలు పరిష్కారానికి నిధులను మంజూరు చేస్తామని తెలిపారు.అనంతరం దివ్యాంగుల ఆర్థిక పునరావాసం క్రింద డి.భాగ్యలక్ష్మి , ఇల్లంత కుంట బ్యాంగిల్ స్టోర్స్ కంగన్ హాల్ పెట్టుకోవడం కోసం రూపాయలు 50,000 నాన్ బ్యాంకింగ్ 100% సబ్సిడీతో కూడిన లోన్ మంజూరు చేసి చెక్ అందచేసారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్ కుమార్ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తాసిల్దార్ ఎంపీడీవో కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.